## 27 . శ్రీమతి ముప్పాళ్ల రంగనాయకమ్మ

కథా రచయిత్రులలో రంగనాయకమ్మగారిది ఒక విశిష్టమైన వ్యక్తిత్వం . మార్క్సిస్టు ధోరణితో రచనలు చేసిన మొట్టమొదటి రచయిత్రిగా తెలుగు సాహిత్యంలో వీరికి గుర్తింపు ఉంది.స్త్రీ పురుషులు ఇద్దరూ సమానం. స్త్రీలు విద్యనభ్యసించినప్పుడే ఆమె జీవితం సవ్యంగా , స్త్రీ విద్యను ప్రచారం చేస్తూ రచనలు చేశారు రంగనాయకమ్మ గారి రచనలపై ప్రపంచీకరణ ప్రభావం బాగా కనిపిస్తుంది.

ముప్పాళ రంగనాయకమ్మ గారు 1939లో పశ్చిమ గోదావరి జిల్లా బొమ్మిడి గ్రామంలో జన్మించారు ఎస్ఎస్ఎల్సీ వరకు చదివుకున్నారు.తరువాత ఆర్థిక కారణాల వల్ల చదువును ఆపేసారు.

రంగనాయకమ్మ గారు మొట్టమొదటి కథ రాసినప్పుడు ఆమె వయసు13,14 సం.లు ఉంటుంది. తరువాత రంగనాయకమ్మ గారు వీరేశలింగం గారి సాహిత్య ప్రభావంతో హేతువాద దృక్పథాన్ని అలవరుచుకున్నారు.చలం భావాలు వీరిలో ఆలోచనా జ్ఞానాన్ని పెంచాయి. మార్క్సిస్టు పుస్తకాలపరిచయంతో అభ్యుదయ దృక్పథంతో అనేక రచనలు చేశారు. స్త్రీవాద రచయిత్రి కావడంచేత పురుష వ్యతిరేకి అనే పేరుంది.

**కథలు:**

రంగనాయకమ్మగారు సుమారు 72 కథలు రచించారు. వాటిలో 50 కథలను "అమ్మకు ఆదివారం లేదా" అనే పేరుతో ఒక సంపుటిగా ముద్రించారు . **" అమ్మకి ఆదివారం లేదా"** కథలో భార్యాభర్తలు ఇద్దరూ సమానం. ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదు . ఆడవాళ్ళు ఎప్పుడూ పని చేస్తూ ఉంటారు. ఉద్యోగం చేసే ఆడవాళ్లు అయితే మరీ ఎక్కువ. ఆదివారం కూడా తీరిక ఉండదు. అరుణ ఆదివారం ఆడవాళ్లకు సెలవు ఇచ్చి, ఇంట్లో మగవాళ్ళను ఇంటి పని, వంట పని చేయాలి అంటారు .అది వారికి చేతి కాక ఇబ్బంది పడతారు. రచయిత్రి దీనికి ఒక పరిష్కారం చూపారు. ఆడ,మెగా భేదం భావం లేకుండా తల్లులు పెంపకం ఉండాలనేది ఈ కథ సారాంశం.

**"మురళీ వాళ్ళమ్మ కథ"**లో రుక్మిణి పక్కదారి పట్టిన తన కొడుకుమురళి లో మార్పు తేవాలని చేసే ప్రయత్నం కనిపిస్తుంది. రుక్మిణమ్మ ఆరాటం, చేసిన ఆలోచనలు, తీసుకున్న నిర్ణయం ఈ కథ సారాంశం. **"సంస్కరణ"** కథలో వైద్యులైన భార్యాభర్తలు ఎదుర్కొన్న ఒక వాస్తవిక సంఘటన . "అమ్మ, జీవితం, పెళ్ళానికి ప్రేమలేఖ ,అసలు కారణం, పసి హృదయాలు, ఆడపిల్ల అంతరాత్మ, స్త్రీ, ఆర్తనాదం ,సరికొత్త మనుషులు, గులాబీ పూసింది,మార్పు మొదలైన 50 కథలు ఈ

సంపుటిలో ఉన్నాయి. రచయిత్రి ఒక్కో కథలో ఒక్కో అంశాన్ని పరిచయం చేశారు. ప్రతి కథలోనూ స్త్రీలు ఎదుర్కొంటున్న ఏదో ఒక సమస్యను చూపి, దానికి పరిష్కారం కూడా తెలిపారు. ఈ కథల ద్వారా రచయిత్రి హేతువాద దృక్పథాన్ని చూపుతూ, ఛాందస భావాలను వ్యతిరేకించారు .

**నవలలు:**

శ్రీమతి ముప్పాళ్ల రంగనాయకమ్మ గారు అనేక విషయాల మీద విమర్శలు చేస్తుంటారు. మార్క్సిస్టు దృక్పథంతో " **రామాయణ విషవృక్షం**" రచించారు. రంగనాయకమ్మగారు చిన్నతనం నుండే నవలలు రాయడం ప్రారంభించారు. ఈమె స్త్రీ సమస్యలను చర్చించిన తీరు సమాజ అభివృద్ధి కరమైనదని ఎందరో ప్రశంసించారు.

**రంగనాయకమ్మ గారి నవలలు:**

కృష్ణవేణి,బలిపీఠం ,పేకమేడలు ,కూలిన గోడలు, స్త్రీ ,రచయిత్రి, ఇదేనా న్యాయం, స్వీట్ హోమ్, అంధకారంలో, చదువుకున్న కమల, జానకి విముక్తి ,కళ ఎందుకు, కళ్ళు తెరిచిన సీత, దొంగ తల్లిదండ్రులు ఉంటారు జాగ్రత్త మొదలైన 14 నవలలను, 5 నవలికలు, 72 కథలను రచించారు. మీరు రాసిన నివేదికలను "**ప్రేమ కన్నా మధురమైనది**" అనే సంపుటిగా రచించారు. .

రంగనాయకమ్మ గారు 1959లో రచించిన మొట్టమొదటి నవల కృష్ణవేణి.1960లో ఈ నవల 'ఆంధ్రప్రభ' వార పత్రికలో సీరియల్ గా వచ్చింది. "**బలిపీఠం**" నవల రాసేటప్పటికి రంగనాయకమ్మ గారి వయసు 23 ఏళ్లే, అయినా రచనలో చేయి తిరిగిన పరిణితి కనిపిస్తుంది. బలిపీఠం నవలలో కులాంతర వివాహాలు చేసుకునే వారికి ఎదురయ్యే కష్టాలు ఆలోచింపజేస్తాయి. భర్త చేసే అవమానాలు భరించలేక ఆత్మహత్య చేసుకున్న ఒక అభాగ్యురాలు భాను కన్న కలలే **పేకమేడలు. "కూలిన గోడలు"** నవలల చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయినా పిల్లల యొక్క జీవన స్థితిగతులు వివరిస్తుంది. "**రచయిత్రి**" నవలను 1956లో రాశారు. రచయిత్రి అయిన విజయ తన భర్త మోహన్ మధ్య అభిప్రాయ భేదాలు రావడం ఇందులో ప్రధానాంశం. స్త్రీల సమస్యల గురించి రచించిన రచయిత్రి విజయ కూడా అదే పరిస్థితిలో చిక్కుకోవడం ఈ కథలో గమనించదగ్గ విషయం.

రంగనాయకమ్మ గారు రాసిన ప్రతి రచనలోనూ మధ్యతరగతి కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య ఉండే హద్దులు,ఆంక్షలు మొదలైనవి స్పష్టంగా కనబడతాయి.